విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

EL TEL 12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ మంగళవారం 1 జులై 2025 పేజీలు : 8 వెల : 2.00

# రైల్వేలో మారనున్న చార్జీలు

## తత్కాల్ టికెట్ల బుకింగ్ విధానంలో మార్పు



రైల్వే శాఖ తాజా నిర్ణయంతో వివిధ తరగతుల్లో టికెట్ ధరలు పెరగనున్నాయి. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో నాన్-ఏసీ ప్రయాణానికి సంబంధించి సెకండ్ క్లాస్, స్లీపర్ క్లాస్, ఫస్ట్ క్లాస్ టికెట్లపై కిలోమీటరుకు ఒక పైసా చొప్పున పెంచారు. అదేవిధంగా, అన్ని రకాల రైళ్లలోని ఏసీ తరగతుల్లో (ఏసీ చైర్ కార్, ఏసీ 3-టైర్, 2-టైర్, ఫస్ట్ క్లాస్) ప్రయాణానికి కిలోమీటరుకు రెండు పైసల చొప్పున ఛార్జీని పెంచుతున్నట్లు రైల్వే శాఖ తెలిపింది. ఆర్డినరీ రైళ్లలోని స్లీపర్, ఫస్ట్ క్లాస్ టికెట్లపై కిలోమీటరుకు అర పైసా చొప్పున ధర పెరగనుంది.అయితే, ఆర్డినరీ సెకండ్ క్లాస్‌లో ప్రయాణించే వారికి పాక్షిక ఉపశమనం కల్పించారు. 500 కిలోమీటర్ల వరకు పాత ఛార్జీలనే కొనసాగించనున్నారు. 501 నుంచి 1,500 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తే టికెట్‌పై రూ. 5, 2001 నుంచి 2500 కిలోమీటర్లకు రూ. 10, 2501 నుంచి 3000 కిలోమీటర్ల వరకు రూ. 15 అదనంగా వసూలు చేయనున్నారు. ఛార్జీల పెంపుతో పాటు తత్కాల్ టికెట్ల బుకింగ్ విధానంలో రైల్వే శాఖ కీలక మార్పు చేసింది. జులై 1 నుంచి తత్కాల్ కోటాలో టికెట్లు బుక్ చేసుకోవాలంటే ఆధార్ కార్డును తప్పనిసరి చేసింది. ఈ నిబంధనను పక్కాగా అమలు చేయాలని అధికారులకు సూచించింది. అయితే, రిజర్వేషన్ ఛార్జీలు, సూపర్‌ఫాస్ట్ సర్‌ఛార్జీలలో ఎటువంటి మార్పులు చేయలేదని రైల్వే బోర్డు స్పష్టం చేసింది. ఇప్పటికే రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులకు పాత ఛార్జీలే వర్తిస్తాయని, పెరిగిన ధరలు వారికి వర్తించవని తేల్చిచెప్పింది.

## ఎట్టి పరిస్థితుల్లో పేదలకు అన్యాయం జరుగనివ్వను ఎంపీ ఈటల రాజేందర్



ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని తక్షణమే స్పందించి కనీస అవసరాలు తీర్చాలని డిమాండ్ చేశారు. లక్ష్మీపూర్ కాలనీకి దారి లేకుండా కబ్జా చేశారని ఆరోపించారు. కనీసం అంబులెన్స్ వెళ్లడానికి కూడా దారి లేకుండా చేశారని మండిపడ్డారు. అంతేగాకుండా ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీలో పార్కును కూడా కబ్జా చేశారని ఆరోపించారు. '40 ఏళ్ళ క్రితం పొట్టచేత పట్టుకుని వచ్చిన వారికి ఆశ్రయం కల్పించిన గడ్డ ఇది. ఉద్యమ బిడ్డగా, కరోనా సమయంలో పనిచేసిన మంత్రిగా నన్ను చూసి గొప్ప మెజారిటీతో గెలిపించారు. ఈ ప్రాంతం వారికోసం మాత్రమే కాదు. ప్రజలందరి కోసం చేస్తున్న పోరాటం ఇది. మూర?పు ప్రభుత్వం కళ్లు తెరిపించాలి అనే ఈ ధర్నా. వీరికి చివరి వరకూ అండగా నిలబడతా' అని హామీ ఇచ్చారు. 'బంజారాహిల్స్‌లో మీ నాయకులు కోట్ల విలువైన భూములు కబ్జా పెట్టుకుంటే జీ ఓ నెంబర్.58, 59 కింద రెగ్యులరైజ్ చేస్తున్నారు. ఇక్కడ మాత్రం పేదల ఇళ్లు కూలగొడుతున్నారు. ఇదేం న్యాయం. ఎట్టి పరిస్థితుల్లో పేదలకు అన్యాయం జరుగనివ్వను. అందుకే వారి కోసం రోజూ పక్షి లెక్క తిరుగుతున్నాను. పేదలను రోడ్డున పడేస్తున్న హైడ్రాను సహించం. దమ్ముంటే ముందు పెద్దల ఇల్లు కూలగొట్టి చూపించాలి. పేదల బస్తీలలో త్వరలో పాదయాత్ర చేస్తా. మీతో యుద్ధానికి సిద్ధం. మీ అధికారం, మీ పోలీసులు ఏం చేస్తారో చూస్తాం' అని ఈటల రాజేందర్ షాకింగ్ ప్రకటన చేశారు.

# విస్తరించిన నైరుతి రుతుపవనాలు

## ఉరుములు, మెరుపులతో పిడుగులతో కూడిన వర్షాలు




నైరుతి రుతుపవనాలు దేశమంతా విస్తరించాయి.దీంతో చాలా ప్రాంతాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి.తెలుగు రాష్ట్రాల్లో కూడా వర్షాలు కురుస్తున్నాయి.ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకట చేసింది. బంగాళాఖాతం, అరేబియా సముద్రాల్లో ఏర్పడిన అల్పపీడనం వ్యవస్థల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాగల మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. గంటకు 30-40 కి.మీ.వేగంతో ఈదురు గాలులతో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.. అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. అరేబియా సముద్రంలో, బంగాళాఖాతంలోని ఉపరితల ఆవర్తనాలతో సోమవారం ఏపీలో కూడా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు పలు జిల్లాలకు వర్ష సూచన చేసింది వాతావరణ కేంద్రం. సోమవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా మిగతా జిల్లాల్లో చెదురుమదురుగా తేలికపాటి వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం చెప్పింది అటు బంగాళాఖాతంలోని ఉపరితల ఆవర్తన ప్రభావంతో తెలంగాణలోని అన్ని జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ ఇచ్చింది. తెలంగాణలోని కొమరం భీం, మంచిర్యాల, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, మహబూబాబాద్, వరంగల్, హనమకొండ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశముంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని.. హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

## క్రీడా పాఠశాల విద్యార్థులు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి



**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...**

కరీంనగర్ క్రీడా పాఠశాల విద్యార్థులు పట్టుదలతో జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో కొత్తగా బాక్సింగ్ శిక్షణను సోమవారం నుండి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ కార్యక్రమానికి హాజరై క్రీడాకారులకు హెడ్ గేర్, గ్లౌసెస్ అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కరీంనగర్ క్రీడా పాఠశాల విద్యార్థులు అన్ని రకాల క్రీడల్లో రాణించి మిగతా విద్యార్థులకు స్ఫూర్తిదాయకం కావాలని అన్నారు. ఇదివరకు ఉన్న క్రీడలతో పాటు కొత్తగా బాక్సింగ్ శిక్షణ ప్రారంభించామని, పదిమంది విద్యార్థిని విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని అన్నారు. ఇందుకోసం మరిన్ని సదుపాయాలు, సౌకర్యాలు సమకూరుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ శ్రీనివాస్ గౌడ్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు, కరీంనగర్ బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మడిపల్లి ఖాళీచరణ్, ఉమ్మడి కరీంనగర్ బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి కొత్తకొండ సంపత్ కుమార్, అధ్యక్షులు సత్యనారాయణ, జిల్లా కరీంనగర్ బాక్సింగ్ బాధ్యులు జి.మురళి పాల్గొన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## కెమికల్ ఫ్యాక్టరీలో ప్రమాదం

### ఘటనాస్థలిని పరిశీలించిన కార్మిక శాఖ మంత్రి




రంగారెడ్డి జిల్లాలోని కెమికల్ ఫ్యాక్టరీలో ప్రమాదం.ఘటనాస్థలిని పరిశీలించిన కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రమాదం రియాక్టర్ పేలుడు వల్ల జరగలేదని ఎయిర్ డ్రయర్ ప్రెజర్ వల్లే జరిగిందని స్పష్టం చేశారు. ఈ ఘటనపై రాజకీయం చేయద్దని అన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి. ఘటన జరిగిన తర్వాత 15 నిమిషాల్లోనే కలెక్టర్, ఎస్పీ ఇక్కడకు చేరుకొని సహాయక చర్యలు చేపట్టారని అన్నారు. ఆదికారులంతా వెంటనే అప్రమత్తమై క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని అన్నారు. 12 మంది పరిస్థితి విషమంగా ఉందని.. మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు మంత్రి వివేక్. మిగతా 22 మందికి స్వల్ప గాయాలున్నాయని.. వారు త్వరగా కోలుకుంటారని అధికారులు తెలిపారని వెల్లడించారు. ఇప్పటిదాకా 12 మంది మృతి చెందారని వ్యర్థాలు క్లియర్ చేశాక మృతులకు సంబందించిన కరెక్ట్ నంబర్ తెలుస్తుందని అన్నారు. ఎయిర్ డ్రైయర్ ప్రెజర్ వల్లే ప్రమాదం జరిగిందని స్పష్టం చేశారు.ఘటనకు కారణాలేంటన్నది పరిశీలిస్తున్నామని విచారణ జరిపి ఘటనకు బాద్యులైనవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు మంత్రి వివేక్. ఫ్యాక్టరీ యాజమాన్యంతో మాట్లాడి కార్మికులకు అందాల్సిన ఎక్స్ గ్రేషియా అందిస్తామని.. ప్రభుత్వం తరపున కూడా చేయగలిగినంత చేసి కార్మికులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు మంత్రి వివేక్.

# వ్యక్తి కనపడుట లేదని పిర్యాదు



**జహీరాబాద్, జూన్ 30 (మన వార్త):** గత 12 రోజులుగా వ్యక్తి కనపడుత లేదని వచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జహీరాబాద్ గ్రామీణ ఎస్ఐ కాశినాధ్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం జహీరాబాద్ పురపాలక సంఘం పరిది రంజోల్ నివాసి గుండా రెడ్డి (30) తండ్రి చంద్రారెడ్డి ఈ నెల 18 ఉదయం 6 గంటల సమయంలో కారు డ్రైవింగ్ కు వెళుతున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్ళాడు. అప్పటి నుండి ఇప్పటి వరకు కుటుంబ సభ్యులు పలు ప్రాంతాలలో వెతికినా కనపడలేదు. ఇట్టి విషయాన్ని అతడి అన్న శ్రీనివాస్ రెడ్డి గ్రామీణ పోలీస్ స్టేషన్లో సోమవారం పిర్యాదు చేశాడు. వ్యక్తి మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మిస్సింగ్ అయిన వ్యక్తి ఇంటి నుండి వెళ్ళే ముందు బ్లాక్ కలర్ జీన్స్, తెల్లని కలర్ ఫుల్ టీ షర్ట్ ధరించి, 5.4 సెంటి మీటర్ల ఎత్తు ఉండి చామన ఛాయ రంగు తో ఉంటాడన్నారు. అతని ఆచూకీ తెలిసిన వారు 9059464086, 8712656764, 8712656731 ఫోన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

# బుద్ధుడి నాటక ప్రదర్శన నిర్వహణ కమిటీ సమావేశం



**జహీరాబాద్, జూన్ 30 (మన వార్త):** ప్రపంచానికి మానవత సుగందాలు అందించిన తథాగత్ భగవాన్ బుద్ధుని నాటక ప్రదర్శన ను విజయవంతం చేయాలని నాటక నిర్వహణ కమిటీ పిలుపునిచ్చారు. జూలై 2 బుధవారం సాయంత్రం 6 గంటల 30 గంటలకు షెట్కర్ ఫంక్షన్ హాల్ నందు అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారిచే బుద్ధుని తో నా ప్రయాణం అనే అద్భుతమైన నాటక ప్రదర్శన విజవంతం చేయడంలో భాగంగా నాటక నిర్వహణ కమిటీ సోమవారం షెట్కార్ ఫంక్షన్ హాల్లో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు ప్రణాళికలపై చర్చించారు. బుద్ధుడు బోధించిన శాంతి సందేశం ప్రజ్ఞ, శీల, కరుణ లను ప్రచారం చేస్తూ సామ్రాట్ అశోక చక్రవర్తి హింసను విడనాడి, బౌద్ధాన్ని స్వీకరించి విశ్వవ్యాప్తం చేశాడన్నారు. విశ్వ జ్ఞాని, సబ్బండ వర్గాల హక్కుల ప్రదాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బౌద్ధ ధర్మానికి పునర్జీవం పోసిన విధానాన్ని అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు 30 మంది సభ్యులతో అధునాతన విద్యుత్తు వెలుగుల మధ్య, అద్భుతమైన సంగీతంతో నాటకాన్ని ప్రదర్శిస్తున్నట్లు పేర్కొన్నారు. జహీరాబాద్ పరిసర ప్రాంత ప్రజలందరూ సకాలంలో వచ్చి ఇంతటి మహత్తర అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కర్ణం రవికుమార్, జహీరాబాద్ డివిజన్ అధ్యక్షులు సురేష్ బుద్ధిష్ట సొసైటీ నాయకులు సుభాష్, నర్సింలు, అశోక్, రాజు, బంద్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలను తనిఖీ చేసిన పలు సూచనలు చేసిన ఎస్ఐ నరేష్



**జహీరాబాద్, జూన్ 30 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం ఎస్ఐ నరేష్ సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. కుప్పానగర్ గ్రామ శివారు మల్లన్న గట్టుకు వెళ్లే కూడలి, రామయ్య జంక్షన్ వద్ద వాహనాల్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనదారులకు ఎస్ఐ పలు సూచనలు సలహాలు చేశారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటిస్తూ, డ్రైవింగ్ లైసెన్సు, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, సంబందిత పత్రాలు కల్గి ఉండి మంచి కండిషన్ గల వాహనల్ని నడపాలని వాహన చోదకులకు చెప్పారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, అతి వేగంతో వాహనాల్ని నడపరాదని, నిర్లక్ష్యంగా వాహనాలను నడిపి ప్రమాదాలకు గురికావొద్దన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదంలో అంగ వికలాంగులుగా మారి కుటుంబ సభ్యులకు దూరమవడం, తన పై ఆధారపడ్డ వారికి దుఃఖాన్ని మిగల్చకూడదని హితవు పలికారు.

# హెచ్ ఈ సి గ్రూపులో చేరే విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్



**రామాయంపేట జూన్ 30 (మన వార్త ప్రతినిధి నరేందర్)** రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్ ఈ సి గ్రూపులో చేరే విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ అందచేయడం జరుగుతుందని కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ హిస్టరీ లెక్చరర్ గూడూరి మల్లేశం చెప్పారు. సోమవారం గ్రూపులో చేరిన విద్యార్థులకు ఆయన స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్యా బోధన అందించడం జరుగుతుందన్నారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని సూచించారు. ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు ఉపకార వేతనాలు అందించడం జరుగుతుందన్నారు. అనుభవం గల లెక్చరర్లతో విద్యాబోధన అందించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్ సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి



**జహీరాబాద్, జూన్ 30 (మన వార్త):** పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేసి జూదరుల వద్ద 19 వేల 2 వందల10 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఝరాసంఘం ఎస్ఐ నరేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం పోలీస్ స్టేషన్ పరిది తుమ్మన్ పల్లి గ్రామ శివారులో కొందరు పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఎస్ఐ తన సిబ్బందితో వెళ్లి పేకాట ఆడుతున్న 10 మంది జూదరులను అదుపులోకి తీసుకుని, నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మట్కా, పేకాట లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ నరేష్ పేర్కొన్నారు.

# మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా తొలి సీనియర్ తైక్వాండో ఛాంపియన్‌షిప్



**– 2025 జనరల్ బాడీ సమావేశం విజయవంతం..**

**సికింద్రాబాద్, జూన్ 30 మన వార్త ప్రతినిధి అంతోని :**మెడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో తొలిసారిగా నిర్వహించిన సీనియర్ తైక్వాండో ఛాంపియన్‌షిప్ 2025 (క్యోరుగి పూమ్సే విభాగాలలో) కంటోన్మెంట్ బాపూజీనగర్, బోయిన్‌పల్లిలోని కీన్ తైక్వాండో అకాడమీలో అత్యుత్సాహంగా జరిగింది. జిల్లా నలుమూలల నుండి క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలో విజేతలు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు మెడ్చల్ మల్కాజిగిరి తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ముఖ్య అతిథుల శుభాకాంక్షలు క్రీడాకారులకు ప్రోత్సాహం ఈ కార్యక్రమానికి తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ నుండి వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం కృష్ణ,టెక్నికల్ చైర్మన్ పీ. నరసింహ,ట్రెజరర్ మారుతి ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు అభినందనలు తెలిపారు. వారు మాట్లాడుతూ, "తైక్వాండో అభివృద్ధికి కోచ్‌లు, క్రీడాకారులు అంకితభావంతో కృషి చేయాలి. జిల్లాలో ఈ స్థాయిలో నిర్వహించిన పోటీలు తైక్వాండోకు గౌరవాన్ని తీసుకొస్తున్నాయి," అని తెలిపారు. జనరల్ బాడీ సమావేశంలో కీలక నిర్ణయం ఈ సందర్భంగా జరిగిన జనరల్ బాడీ సమావేశంలో,"న్యూ మెడ్చల్ మల్కాజిగిరి తైక్వాండో స్పోర్ట్స్ అసోసియేషన్" కు అధికారిక అనుబంధ పత్రం మంజూరైంది. ఇది తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (ఇండియా తైక్వాండో అనుబంధ సంస్థ) కు అనుబంధితమైన ఏకైక జిల్లా సంఘంగా గుర్తింపు పొందింది.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజలు చేసిన మెదక్ ఎమ్మెల్యే



**–పేదోడి సొంత ఇంటి కల నెరవేర్చేందుకే ఇందిరమ్మ ఇండ్ల పథకం..**

**–మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ..**

**చిన్న శంకరంపేట జూన్ 30 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో నిరుపేదలకు ఒక్క ఇల్లు కూడా నిర్మించి ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే పథకానికి శ్రీకారం చుట్టామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు .మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం కొరివి పల్లి, కొరివి పల్లి తండా,లో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన సేవాలాల్ దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. వరి నాట్లు వేస్తున్న అక్కడి మహిళ రైతులను పలకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి పెద్ద పీట వేస్తుందని రైతులంతా కూడా సన్న రకం ధాన్యాన్ని వేయాలని వారికి సూచించారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదోడి సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం జరుగుతుందని ఆయన తెలిపారు రైతుల కోసం రైతు రుణమాఫీ, రైతు భరోసా, వంటి పథకాల ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరిందని ఆయన తెలిపారు, నియోజకవర్గంలో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధిని పట్టించుకోలేదనీ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్, హౌసింగ్ ఏఈ లోకేష్, జంగారాయి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్,కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు భవాని,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సానా సత్యనారాయణ,రాజిరెడ్డి, యాదవరావు, పుల్లారావు, రమేష్ గౌడ్, ఉదయ్ కుమార్, మోహన్ నాయక్, చిరంజీవి, బెండు కృష్ణ, శ్రీనివాస్ గౌడ్,రామచంద్రం, భరత్ కుమార్, నవీన్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# షాపూర్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు
# మరియు ప్రింటర్ పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్




**కుత్బుల్లాపూర్, జూన్ 30(మనవార్త ప్రతినిధి రాజు)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పుస్తకాలు మరియు పింటర్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై మాజీ ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ బడుల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు సహకరిస్తున్న గణేష్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ షాపూర్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శిధిలావస్థలో ఉన్న ఎంఈఓ ఆఫీస్ కోసం మంజూరైన 54 లక్షలతో భవనం పునర్నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. నాలుగు గోడల మధ్య ఉన్న విద్యార్థుల ఆలోచనలే రేపటి బంగారు భవిష్యత్తుకు మార్గదర్శకం అవుతుందన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల కోసం ప్రభుత్వ బడులలో అనేక సౌకర్యాలను సమకూరుస్తుందన్నారు. కావున ప్రభుత్వ బడిలో అడ్మిషన్లు పెరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కూన రాఘవేందర్ గౌడ్, బుచ్చి రెడ్డి, మండల విద్యాధికారి జెమిని , పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసంత కుమారి, శ్రీహరి, యాదగిరి, శివ, కృష్ణ ప్రసాద్, కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, మాధవరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు




**దుండిగల్, జూన్ 30(మనవార్త ప్రతినిధి రాజు)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

**జగిత్యాల జిల్లా: జూన్ 30:మన వార్త ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి)**

విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఎస్.ఐ మన్మధ రావు , ఏ.ఎస్.ఐ ఖాజా నజముద్దీన్ లను సేవలు స్ఫూర్తివాంతమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ఉద్యోగ విరమణ పొందిని ఇద్దరు పోలీస్ అధికారుల కార్యక్రమం లో ఆ ఇద్దరిని ఎస్పీ శాలువా,పులమ ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన ఎస్పీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. సుదీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అనంతరం పదవి విరమణ పొందిన ఎస్.ఐ మన్మధ రావు, ఏ.ఎస్.ఐ లు ఖాజా నజీ ముద్దీన్ లను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ సైదులు, ఆర్. ఎస్. ఐ రమేష్ , సిబ్బంది పాల్గొన్నారు.

# నారుమడులు పోసుకోవడానికి సాగునీళ్ళు అందించండి




**దేవరకద్ర ప్రతినిధి,జూన్ 30(మన వార్త జి.రవికుమార్)**

ఏనుకుంటా ఆయకట్టు రైతులు నారుమడులు పోసుకోవడానికి నీళ్లు వదిలితే నారు పోసుకుంటారని ఆర్టిఐ చట్టం యాక్టివిటీస్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు జి.రవికుమార్ వనపర్తి ప్రజావాణి లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలం తీర్మాలయాపల్లి,ఆజ్జకొల్లు గ్రామం వడ్డెవాటా శివారులోని రైతులు నారుమడులు పోసుకోవడానికి ఏనుకుంటా ఆయకట్టు సాగు కాలువకు వెంటనే సాగునీరు విడుదల చేయాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రాజెక్టులో నీరు పుష్కలంగా వస్తున్నందున బీమా పేస్-2 ద్వారా నీటి విడుదల చేసి ఆయకట్టు రైతులకు అందించాలని తెలిపారు.నార్లు పోసుకోవడానికి వానకాలం సాగుకు రైతులు సిద్ధం అవుతారని సూచించారు.బోర్ల నీళ్లు ఉప్పు ఉండడంతో పంటలు సరిగా పెరుగక తెగుళ్లు వచ్చి పంట నష్టాలు వస్తున్నాయని తెలిపారు.గతంలో నీటిని వదలకపోవడంతో రైతులు చాలా ఇబ్బంది పడ్డారని,నీళ్లు అందక సాగు పొలాలు ఎండిపోయినయని తెలిపారు.నీళ్లు వదిలితే ఈ వారం వరినార్లు పోసుకొని నాటు వేసుకునేందుకు దుక్కులు సిద్ధం చేసుకుంటారని,కావున వెంటనే కాల్వకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.చివరి భూములకు నీళ్లు వచ్చేట్లు చూడాలని,కాల్వలో పూడిక తీయించి కంప చెట్లు తొలగిస్తేనే చివరి భూములకు నీరు అందుతుందని,కాల్వల ముందు భాగంలో నీటి వృధాను అరికట్టి చివరి భూములకు నీళ్లు వచ్చేట్లు చూడాలని తెలియజేశారు.కాల్వకు నీళ్లు ఎప్పుడు వదులుతారని ఆయకట్టు రైతులు ఎదురుచూస్తున్నారని తెలిపారు.

# అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం ఫీజు రాయితీ కల్పించండి



**రాజన్న సిరిసిల్ల జిల్లా జూన్ 30 మన వార్త (ప్రతినిధి):**

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ,నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో నూటికి నూరు శాతం ఫీజు రాయితీని కల్పించాలని (టియుడబ్ల్యూజే హెచ్ 143) తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కు యూనియన్ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా మాట్లాడుతూ పాత్రికేయులు ఎటువంటి జీతభత్యాలు లేకుండా సమాజంలోని సమస్యలను అనునిత్యం చేరవేస్తూ ప్రభుత్వానికి,ప్రజలకు వారధిగా పని చేస్తున్నారన్నారు,అలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.పేద,మధ్య తరగతి వర్గాల వారే ఎక్కువమంది జర్నలిస్టులు ఉన్నారని,ప్రైవేట్ విద్యాసంస్థల్లో వారి పిల్లలకు నూటికి నూరు శాతం ఫీజు రాయితీతో పాటు పాఠ్య పుస్తకాలను ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.అలాగే గతంలో కొందరు ప్రైవేటు విద్యాసంస్థల వారు డీఈవో ఉత్తర్వులను కూడా అమలు చేయలేదని ఆరోపించారు.ఈసారైనా ఖచ్చితంగా ప్రతి విద్యా సంస్థల యజమానులు మీ ద్వారా విడుదలైన ఆదేశాలను అమలు చేసే విధంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.దీనికి కలెక్టర్,ఇన్చార్జి డిఈఓ వినోద్ కుమార్ సానుకూలంగా స్పందించారు.జర్నలిస్టు పిల్లలకు నూటికి నూరు శాతం రాయితీని అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి సామల గట్టు,వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్,తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్,సీనియర్ పాత్రికేయులు గడదాసు ప్రసాద్,కొలిపాక నరసయ్య,సయ్యద్ అలీ,జితేందర్ రావు,లింగం గోపి,కొత్వాల్ శ్రీనివాస్,జిల్లా రమేష్,రాజశేఖర్,సాగర్,షేక్ రియాజ్,విష్ణు,గంగాధర్,దుబ్బాక రాజు,మదు సాగర్,దేవేందర్,దేవరాజు,అనిల్ రావు,అజారొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్న ఇంటిని తగలబెట్టిన తమ్ముడికి ఐదేళ్ల జైలు శిక్ష



**-సిరిసిల్ల రూరల్ సీ.ఐ మొగిలి..**

**రాజన్న సిరిసిల్ల జిల్లా జూన్ 30 (మన వార్త ప్రతినిధి):**

తమ్ముడి చేతిలో తగలబడిన అన్న ఇంటి కేసులో నిందితుడికి ఐదు సంవత్సరాల కఠిన జైలు శిక్షతో పాటు రూ. 1వేయి రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల అసిస్టెంట్ సెషన్స్ జడ్జి లక్ష్మణ చారి సోమవారం తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి తెలిపారు.వివరాల ప్రకారం తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన బాల నరసయ్య తన భార్యతో కలిసి నివాసం ఉండేవాడు.అతనికి తన తమ్ముడు మల్లయ్యతో భూ వివాదాలు కొనసాగుతున్నాయి.ఈ నేపథ్యంలో కక్ష పెంచుకున్న మల్లయ్య,2019 జూన్ 12న రాత్రి 11 గంటల సమయంలో నరసయ్య ఇంటికి నిప్పంటించాడు.ఈ ఘటనపై నరసయ్య తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ శేఖర్ కేసు నమోదు చేసి మల్లయ్యను రిమాండ్‌కు తరలించారు.అనంతరం చార్జ్‌షీట్ దాఖలు చేశారు.కేసును ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల లక్ష్మీ ప్రసాద్ వాదించగా కోర్టు మానిటరింగ్ ఎస్సై నాయుడు నేతృత్వంలో హెడ్ కానిస్టేబుల్ శంకర్,కానిస్టేబుల్లు నవీన్,రాజేందర్ లు ఎనిమిది మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు.సాక్ష్యాలను పరిశీలించిన జడ్జి నిందితుడికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి తెలిపారు.

# రవాణా శాఖ మంత్రిని కలిసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు.జూన్30 (మన వార్త ప్రతినిధి శివరాజు)**

తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రత్యేకంగా కలిశారు.వనపర్తి జిల్లా కేంద్రంలో రవాణా శాఖ (%ూ%) నూతన కార్యాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన...వనపర్తి మండలం అప్పాయపల్లి గ్రామ శివారులో రూ 9.50 కోట్లతో జిల్లా రవాణా శాఖ కార్యాలయాన్ని నిర్మించేందుకు త్వరలోనే జీవో జారీ చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నాలానిర్మాణం పనులతో పాటు నూతన అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులకు చర్యలు చేపట్టి ట్రాఫిక్ రద్దీని తగ్గించాలి



**కుత్బుల్లాపూర్, జూన్ 30(మనవార్త ప్రతినిధి రాజు)**

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఈరోజు 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ రామిరెడ్డి నగర్, పాపయ్య యాదవ్ నగర్ లలో వివిధ విభాగాల అధికారులతో పర్యటించారు. ఈ సందర్భంగా సుచిత్ర, అల్వాల్, బ్యాంక్ కాలనీ వంటి ప్రాంత వాసులు త్వరగా వారి గమ్యస్థానాలను చేరేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఐడిపిఎల్ నుంచి రామ్ రెడ్డి నగర్, పాపయ్య యాదవ్ నగర్ ల మీదుగా ఉన్న రోడ్డుపై ఉదయం, సాయంత్రం వేళల్లో అధిక సంఖ్యలో వాహనాలు తిరగడం వల్ల తీవ్ర రద్దీగా మారుతుందని, పోటీ పరీక్షల సమయాల్లో అయితే ఇది మరింత రద్దీగా మారుతుందని తద్వారా పిల్లలు, కాలనీలలోని వయోవృద్ధులు ఆ రోడ్డులో నడవలేక తీవ్ర అవస్థలు పడుతున్నారని, ఈ సమస్యను తగ్గించేందుకు ఐడిపిఎల్ నుంచి దిల్ కుష్ నగర్ వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణము చేపట్టాలని స్థానికులు ఎమ్మెల్యేని కోరారు. అదేవిధంగా పాపయ్య యాదవ్ నగర్, రాంరెడ్డి నగర్ లలో నెలకొని ఉన్న కల్వర్టు నిర్మాణ పనులు, బ్రిడ్జి నిర్మాణం మరియు విస్తరణ, 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు, మసీదు నుండి భూగర్భ డ్రైనేజీ పనులను చేపట్టడం వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... ఐడిపిఎల్ నుంచి దిల్ కుష్ నగర్ వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణంతోపాటు, నాలా బ్రిడ్జి పనులను, రామిరెడ్డి నగర్ లో నూతన కల్వర్టు నిర్మాణము, భూగర్భ డ్రైనేజీ పనులను, ప్రధాన రహదారిని 100 ఫీట్లకు విస్తరించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గతంలో 2020వ సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వము గెజిట్ ద్వారా దిల్ కుష్ నగర్ నుంచి పాపయ్య యాదవ్ నగర్ వరకు చేపట్టడం జరిగిందని, తద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించామని, ఈ ఐడిపిఎల్ మెయిన్ రోడ్డు నుంచి రామ్ రెడ్డి నగర్, పాపయ్య యాదవ నగర్ లకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం చేపడితే ట్రాఫిక్ సమస్యను మరింత పరిష్కరించవచ్చని అన్నారు. అనంతరం స్థానిక హనుమాన్ దేవాలయం నందు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈ పాపమ్మ, ఏఈ అనురాగ్, మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, నాయకులు సురేందర్ రెడ్డి, బొంబాయి శ్రీను, నార్లగంటి బాలయ్య, నార్లకంటి రమేష్, రమణారెడ్డి, రామిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యాదవ రెడ్డి, ఉపాధ్యక్షులు హీరాలాల్ భాటి, పాపిరెడ్డి, కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి, సుభాష్ గౌడ్, రవీందర్ రెడ్డి, జయేంద్ర గౌడ్, సత్యనారాయణ, పాపయ్య యాదవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భవ్ నారాయణ, సాయి బాబు, నరసింహ రెడ్డి, పీసీ రావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి




**-ఇండ్ల స్థలాలు, పెన్షన్ లు ఇవ్వాలి..**
**-స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలి..**
**-ఉద్యమకారుల ఫోరం దీక్షా శిబిరంలో జెఎసి నాయకుల డిమాండ్..**

**జగిత్యాల జిల్లా: జూన్ 30 మన వార్త ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి)**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయం ఎదుట తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం శాంతి యుత దీక్షలు చేపట్టారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన ఈ దీక్షా శిబిరాన్ని తెలంగాణ ఉద్యమ జెఎసి నాయకులు చుక్క గంగారెడ్డి, సిరిసిల్ల రాజేందర్ శర్మ లు సందర్శించారు. దీక్షలకు సంపూర్ణ మద్దతు తెలియ పరచారు. దీక్షా శిబిరంలో కూర్చొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యమకారులకు చేస్తున్న అన్యాయాలను, ఉద్యమ ఆకాంక్షలను ఈ చర్చించారు. దీక్షా శిబిరం ను ఉద్దేశించి చుక్క గంగారెడ్డి, సిరిసిల్ల రాజేందర్ శర్మ లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ కోసం ఉద్యమకారులు, కవులు, కళాకారులు, జర్నలిస్టులు, రచయితలు అహర్నిశలు కృషి చేశారని అన్నారు. ఉద్యమం పేరుతో గద్దె నెక్కిన గత ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించలేదన్నారు. ఉద్యమకారులను అండగా ఉంచుకొని గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నేటికీ ఉద్యమ కారులను గుర్తించక పోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉద్యమకారులకు తగిన న్యాయం చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎంతగానో పోరాటాలు చేశామని, ఉన్న ఉపాధిని పోగొట్టుకొని, భార్యా పిల్లలను సైతం వదిలి పెట్టి రోడ్లెక్కి ఉద్యమాలు చేయడంతోనే తెలంగాణ సాధ్యం అయిందన్నారు. అలాంటి ఉద్యమకారులకు ఎలాంటి గుర్తింపు గానీ, తగు ప్రభుత్వ సాయం గానీ అందించక పోవడం శోషనీయం అన్నారు. గత ఏడాది చేపట్టిన ప్రజా పాలనలో ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం నేటికీ ఆ ఊసే ఎత్తక పోవడం బాధాకరం అన్నారు. ఉద్యమకారులకు ప్రతి ఒక్కరికి పెన్షన్, ఇంటి స్థలాలు, గుర్తింపు కార్డుకు ఇవ్వాలని, ఆ స్థలాలలో ఇండ్ల నిర్మాణం కూడా ప్రభుత్వమే చేసి ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులను బేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో, నామినేటెడ్ పదవులలో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలని కోరారు. వెంటనే ఈ ప్రభుత్వం కూడా స్పందించి ఈ డిమాండ్లతో పాటు తెలంగాణ ఉద్యమ కారుల సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తగిన గుణ పాఠం చెప్పి తీరుతామని పేర్కొన్నారు.

# పందుల బెడద నుండి కాపాడండి





**- ప్రజల ఆరోగ్యాన్ని కాపాడండి...**
**- అజ్జకోల్లు గ్రామ యువకులు...**

**దేవరకద్ర ప్రతినిధి,జూన్30(మన వార్త జి.రవికుమార్)**

గ్రామాన్ని పందుల బెడద నుంచి కాపాడాలని కావలి అశోక్ కుమార్ కోరారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలం అజ్జకోల్లు గ్రామ యువకులు అధ్వర్యంలో వనపర్తి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు కు సోమవారం నాడు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో అధిక సంఖ్యలో పందులను విచ్చలవిడిగా సంచరిస్తున్నాయని,ఇండ్లలోకి దూరుతున్నాయని,ఇంటి ముందర పిల్లలపైకి రావడంతో బయందోళన అవుతున్నారని తెలిపారు.మలమూత్రలను విసర్జించడం ద్వారా ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, చిన్న పిల్లలపై దాడులు చేస్తున్నాయని ఆరోపించారు. పంట పొలాలను నాశనం చేస్తున్నాయని వెల్లడించారు. కొంతమంది రాజకీయ నాయకుల వత్తాసుతో పందుల పెంపకం దారులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారన్నారు.ఈ సమస్యపై ఎన్నో సార్లు గ్రామ సభలో తీర్మానాలు చేసిన, మండల తహసీల్దార్ కి వినతిపత్రలు ఇచ్చినా ప్రజల సమస్య కష్టాలు తీరడం లేదని బాధను వ్యక్తం చేశారు.తక్షణమే సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువకులు లక్ష్మణ్, బాలరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యకుడు, జమేదార్ రొడ్డ కుమారస్వామి ఉద్యోగ విరమణ సందర్భంగా సన్మానం



**వేములవాడ , జూన్ 30 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కి పదవీ విరమణ తప్పనిసరి అని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. రొడ్డ కుమారస్వామి సేవలు మరువలేనివని కొనియాడారు. నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యకుడు, జమేదార్ రొడ్డ కుమారస్వామి ఉద్యోగ విరమణ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సన్మానించారు. రొడ్డ కుమారస్వామి రెవెన్యూ శాఖలో దాదాపు 32 ఏండ్లు సేవలు అందించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు ఫిబ్రవరి 2021 బదిలీపై వచ్చి, జమేదార్ గా సేవలు అందిస్తున్నారు. అనంతరం వారిని మెమెంటో , శాలువాలతో సన్మానించి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి డిఆర్డిఓ శేషాద్రి ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత..



-మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్....

**జైనూర్, జూన్ 30( మన వార్త ) ప్రతినిధి** మొక్కల సంరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన మండల కేంద్రం లోని కన్యాక పరమేశ్వరి వాసవి మాత ఆలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఛైర్మన్ విశ్వనాథ్ మాట్లాడుతూ అడవుల సంరక్షణ తోనే మానవాళి ముడిపడి ఉందని ఆ దిశలో ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. పొలం గట్లు,ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల ఆవరణలో మొక్కలు నాటడంతో పాటు ఇంటి పేరట్లో పండ్లు, పూల మొక్కలు నాటి సంరక్షించుకోవాలన్నారు. గ్రామాల్లో టేకు, వెదురు, నీలగిరి ఇతరత్రా ఉద్యానవన మొక్కలు నాటేందుకు ముందుకు వచ్చే ఆసక్తి గల రైతులకు మొక్కలు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మండాడీ లింగు, పంద్రా షేకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెస్రం అంబాజీ, బాబు పఠాన్, దుండుగుల మహేష్, కనక గంగారం, కుమరం శంకర్, ఈ జీ ఎస్ ఏపిఓ నగేష్, ఈ సీ అంకుస్,సాంకేతిక సహాయకులు లింగేష్, ఆత్మారం, రాజలింగు, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి ముత్యపు వార్ విశ్వనాథ్, ఎఫ్ ఏ ఆత్రం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏ వారసుల ముందస్తు అరెస్టులు



**నిజాంపేట జూన్ 30 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం ఉదయం వీఆర్ఏ వారసులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏల జేఏసీ పిలుపు మేరకు వీఆర్ఏ వారసుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయ ముట్టడికి వెళుతున్న తరుణంలో పోలీసులు అక్రమ అరెస్టులకు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు నవీన్,తాడెంతిరుపతి,అనిల్, అజీజ్ మియా,ఉన్నారు.

## నందిగామలో పౌర హక్కుల దినోత్సవం..




**నిజాంపేట జూన్ 30 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో సోమవారం స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్ఐ రాజేష్,లో ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కుల వివక్ష అంటరానితనం హెూటల్ లో రెండు గ్లాసుల పద్ధతి విడనాడాలన్నారు. ఎవరైనా కులం పేరుతో దూషించినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని లేదా 100 డైల్ చేయాలన్నారు. ఆర్ ఐ ప్రీతి, హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, కార్యదర్శి యాదవ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ..



**నిజాంపేట జూన్ 30 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

నిజాంపేట మండలం చల్మెడ గ్రామానికి చెందిన సంగెపు కార్తీక్ 13 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి, తిరుమలనాథ స్వామి ఆలయ చైర్మన్ అక్క పల్లి రాంరెడ్డి, ఆలయ డైరెక్టర్ బాజా రమేష్, కాకి రాజయ్య గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మన మల్లేష్, అక్కపల్లి అబ్బా రెడ్డి, రెడ్డి యాదగిరి,ఆకుల లక్ష్మీనారాయణ,సంగేపు నారాయణ, పరుశరాములు,తదితరులు పాల్గొన్నారు.

## టీజేఎస్ మండల అధ్యక్షునిగా నెలవేణి రమేష్ నియామకం



**శంకరపట్నం:జూన్30(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షునిగా నెలవేణి రమేష్ ను నియమిస్తున్నట్లు తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కన్వీనర్ మోరే గణేష్ తెలిపారు. తెలంగాణ జన సమితి విద్యార్థి విభాగంలో,యువజన విభాగంలో చురుకుగా పాల్గొని పలు సమస్యల పట్ల అనేక పోరాటాల్లో పాల్గొన్నటువంటి మక్త గ్రామానికి చెందిన నెలవేణి రమేష్ కు ఈ అవకాశం కల్పించాల్సిందిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు సూచన మేరకు గౌరవ ఎమ్మెల్సీ తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగిందని తెలిపారు. మునుముందు ప్రజా సమస్యల పట్ల పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నెలవేణి రమేష్ మాట్లాడుతూ.. తన నియామకానికి కృషిచేసిన ప్రొఫెసర్ కోదండరాం,ముక్కెర రాజు,మోరే గణేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక వెనుక బిఆర్ఎస్ హస్తం




**-పఠాన్ చెరువులో జరిగిన ప్రమాద సంఘటనకు ఆలేరు ఎమ్మెల్యే సంతాపం...**

**-బిఆర్ఎస్ బీజేపీలో విలీనం అవుతుంది...**

**-అసెంబ్లీ మీడియా పాయింట్ లో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్..**

**-యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**

పఠాన్ చెరువు పాశమైలారంలో జరిగిన దురదృష్ట ఘటనలో మృతి చెందిన కార్మికులకు , సిబ్బంది పట్ల చింతిస్తూ వారి కుటుంబాలకు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు ఎంపిక వెనుక బీఆర్ఎస్ హస్తం ఉందని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అసెంబ్లీలోని మీడియా పాయింట్ లో సోమవారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ కేసీఆర్ సూచనల మేరకే బీజేపీ అధిష్టానం రామచంద్రరావు ను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక చేసిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ సూచనలతో బలహీన అధ్యక్షుడిని మోడీ , అమిత్ షా నియమించారన్నారు. బీజేపీ , బీఆర్ఎస్ విలీన ప్రక్రియ సాఫీగా సాగడం కోసమే రామచంద్రరావు ఎంపిక జరిగిదన్నారు. బీఆర్ఎస్ ను గట్టి గా వ్యతిరేకించే వారిని అధ్యక్షుడి ని చేస్తే తమ పన్నాగం ఫలించదని కేసీఆర్ ఎత్తులు వేశరన్నారు. కేసీఆర్ ఎత్తులకు మోదీ , అమిత్ షా , నడ్డా తలవచ్చారన్నారు. తెలంగాణలో బీజేపీ కార్యకర్తలు ఒకటి కోరుకుంటే అధిష్టానం మరో లా ఆలోచించిందన్నారు. రామచంద్రరావు నాయకత్వంలో త్వరలో బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం అవుతందన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ను, సీఎం రేవంత్ రెడ్డిని ఆపడం కోసమే బీజేపీతో చేతులు కలపవడానికి బీఆర్ఎస్ నాయకులు సిద్ధమయ్యారని , రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటే రాష్ట్రంలో తమకు నూకలు చెల్లినట్లేనని కల్వకుంట్ల కుటుంబం భయ పడుతుందన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికే బీఆర్ఎస్ ను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించారు. పార్లమెంట్ ఎన్నికల్లో జీరో చేశారు..స్థానిక సంస్థల్లో పోటీ చేయడానికి అభ్యర్థులు కూడా లేని స్థితికి బీఆర్ఎస్ చేరిందన్నారు. అందుకే బీజేపీలో విలీనం అవ్వడానికి ఉవ్విళ్లూరుతోందన్నారు. బీజేపీ నాయకత్వానికి బీసీ లపైన ప్రేమ లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో బీజేపీ కి బీఆర్ఎస్ అవయవ దానం చేసి 8 సీట్లు గెలిపించిందని..బీజేపీ కోసం తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మహత్య చేసుకుందన్నారు. తాను రాజకీయంగా చచ్చిపోయి బీజేపీ ని బతికించిందని..బీఆర్ఎస్ నాయకులు స్వయంగా బీజేపీకి ఓట్లు వేసి ఆ పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించారన్నారు. ఇప్పుడు ఆ రుణం తీర్చుకోవడానికి బీజేపీ అధిష్టానం రామచంద్రరావు లాంటి వీక్ నాయకుడిని అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.బీజేపీలో బీఆర్ఎస్ ను విలీనం చేయడానికి ఎప్పటి నుంచో కేసీఆర్ కేటీఆర్ ప్రయత్నిస్తున్నారు. కేసీఆర్ కూతురు కవిత స్వయంగా ఈ విషయాన్ని బయట పెట్టిందన్నారు. తాను తీహార్ జైలులో ఉన్నప్పుడే విలీన ప్రతిపాదన తీసుకువస్తే వ్యతిరేకించానని కవిత తేల్చి చెప్పిందన్నారు. కేటీఆర్ , హరీష్ రావు గతంలో ఢిల్లీ వెళ్లి అర్ధరాత్రి బీజేపీ నాయకులతో మంతనాలు జరిపి వచ్చారని బీర్ల అయిలయ్య తెలిపారు.

## కొండమడుగు గ్రామ పంచాయతీ కార్యదర్శి అవినీతి లీలలు

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ముడుపుల మాయాజాలంహొఖాళీ స్థలానికి ఇంటి నెంబర్లు ఇస్తున్నారు. అదేవిధంగా ఇల్లు నిర్మాణంకు ప్రత్యేకంగా సహకరిస్తూ తదుపరి ఇంటి నెంబర్ ఇస్తున్న విషయంలోహొజిల్లా కలెక్టర్ తమరికి గతంలో ధరఖాస్తు చేసిన , అదేవిధంగా సమాచార హక్కు చట్టం 2005 , ప్రకారం అడిగితే సమాచారంలో తప్పుడు నివేదికహొ ఇచ్చిన గ్రామ పంచాయతీ ప్రభుత్వ అధికారుల పై చట్టపరమైన ప్రత్యేక విచారణ జరిపించాలని వెంటనే అట్టి ఇంటి నెంబర్ 6-143/4 గా కేటాయించినది రద్దు చేయాలని అదేవిధంగా నిర్మాణం చేస్తున్న ఇల్లు నిలిపుదల చేయాలని కోరుతూ ఈ దుర్మార్గపు అక్రమాలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పిర్యాదు సదరు వ్యక్తిహొ కందుల శ్రీనివాస్ రావు గ్రామం కొండమడుగు , వృత్తి జర్నలిజం /వ్యవసాయం , సోషల్ వర్క్.హొ ఈ విషయలపై విచారణ చేయాలని కొండమడుగు గ్రామ పంచాయతీ కార్యదర్శి పై దరఖాస్తు కలెక్టర్ తమరికి చేయగా మీరుహొ విచారణ నిమిత్తంహొఅదేశాలు చేయగా డివిజనల్ పంచాయతీ అధికారి కొండమడుగు గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కి గ్రామ పంచాయతీ కార్యదర్శి కిహొనాకు నోటీసులు పంపగా వెళ్లాను విచారణలో ఏకంగా ఖాళీ స్థలానికి ఇంటి నెంబర్ ఇచ్చినట్లుగా ఎటువంటి పర్మిషన్ లేకుండాహొ సర్వేనెంబర్.1 లో ఇంటి నిర్మాణానికి ప్రోత్సహిస్తున్నహొ విషయాలు ముఖ్యంగా ఈ సర్వే నెం:1 పై కోర్టులో కేసు వేయడం జరిగింది. ఇట్టి కేసు నెం:46/2021. ప్రభుత్వ అధికారులకు పై రిపోర్ట్ లేఖసంఖ్య.నెం:48/ డి.యల్.పీ.ఓ/2025 తేదీ13/05/2025. జిల్లా పంచాయతీ అధికారికి పంపించి నప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదు. గ్రామ పంచాయతీ కార్యదర్శి లావా దేవీలలో వచ్చిన నిధులుహొ, ఖర్చులు పెట్టినవి చేసిన పనుల వివరాలు కోరగా ఇట్టి విషయాన్ని ఇవ్వడానికి ఎన్నో విధాలుగా ఇబ్బందులకు గురిచేసారు..అయిన ప్పటికీ ఖచ్చితంగా వివరాలు కోరగా ఇట్టి విషయంలోహొ ఇచ్చిన సమాచారం పూర్తిగా చేసిన పనులు దేనికి అనేది తెలుపకుండా ఏకంగా కోట్ల రుపాయలు ఖర్చులు అయినట్టుగా తెలిపిన కొండ మడుగు గ్రామ పంచాయతీ కార్యదర్శి కె. అలివేలుపై విచారణ విషయంలో కలెక్టర్ తమరు చూసి చూడనట్లుగా వ్యవహరించడంహొ బాధాకరం కావున వెంటనే గ్రామ పంచాయతీ కార్యదర్శి కె. అలివేలు పై , స్పెషల్ ఆఫీసర్ మాజీద్ పై మరియు జిల్లా పంచాయతీ అధికారి ఆర్. సునంద ల పై తగు చట్టపరమైనహొ ప్రత్యేక విచారణ జరిపించి తగు న్యాయం చేయగలరని తమరిని పలుమార్లు హృదయపూర్వకంగాహొహొ వేడుకుంటున్నట్లు విలేఖరిహొ ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు కందుల శ్రీనివాస్ కోరుతున్నాను.హొహొహొ

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం



**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమ వారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 86 అర్జీలను , జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లతో కలసి అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 54 , జిల్లా పంచాయతీ శాఖ 8 , జిల్లా వ్యవసాయ శాఖ 4 , ఈ ఈ ఇరిగేషన్ 3 , జిల్లా సంక్షేమ శాఖ 3 , హౌసింగ్ 2 , కోపరేటివ్ 2 , విద్యాశాఖ 2 , జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ 2 , ఎస్సీ కార్పొరేషన్ 2 , డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ , ఎస్సీ సంక్షేమ శాఖ , బీసీ సంక్షేమ శాఖ , ట్రైబల్ వెల్ఫేర్ సంక్షేమ శాఖ లకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి




**నిజాంపేట జూన్ 30 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25% సీట్లను పేద విద్యార్థులకు కేటాయించాలనీ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలినీ ప్రభుత్వ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలనీ పాఠ్యపుస్తకాలలో మహనీయుల జీవిత చరిత్రను పొందుపరచాలనీ డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్ డిమాండ్! విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలుచేసి ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని,విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలను అందజేసి, కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించాలని దళిత బహుజన ఫ్రంట్(డిబీఎఫ్)జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం నిజాంపేట మండలంలోని నస్కల్ గ్రామంలో డిబీఎఫ్ ఆధ్వర్యంలో విద్యా హక్కుల పరిరక్షణకై ప్రచార ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించి,విద్య హక్కు చట్టాన్ని అనుసరించి ప్రైవేటు విద్యాసంస్థలలో కూడా పేద విద్యార్థులకు 25 శాతం సీట్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. పాఠ్యపుస్తకాలలో మహనీయుల జీవిత చరిత్రను పొందపరచాలని ప్రభుత్వ కళాశాలలో కూడా చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యారంగ సమస్యల సాధన కోసం డిబిఎఫ్ ఆధ్వర్యంలో పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు సత్యం రెడ్డి తో పాటు ఉపాధ్యాయ బృందము పిల్లలు పాల్గొన్నారు తదితరులు పాల్గోన్నారు.

## శేరిపల్లిలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించిన అధికారులు




**నర్సింగ్ జూన్ 30(మన వార్త ప్రతినిధి నరేందర్)**

నార్సింగి మండల శేరీపల్లి గ్రామంలో సోమవారం రోజున తహశీల్దార్ షేక్ కరీం ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం ఎస్సి,ఎస్టీ చట్టాల పై సభ్యులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి సంక్రమించే సమానత్వం,స్వాతంత్రం,దోపిడీ నివారణ,మత స్వాతంత్రం,రాజ్యాంగ పరిహారం,ఆస్తి హక్కులతో పాటు ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం 1989 పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అహ్మద్ మొయినుద్దీన్,రెవిన్యూ సిబ్బంది,పోలీస్ సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంగలోని కుంట కాలువను కబ్జా నుండి కాపాడండి

**-మదూర్ రైతుల డిమాండ్ ..**



**చిన్న శంకరంపేట జూన్ 30 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండలం మదూరు గ్రామ శివారులోని మంగలోని కుంట అలుగు కాలువను కబ్జా నుంచి కాపాడాలని అదే గ్రామానికి చెందిన రైతులు కోరుతున్నారు, చిన్న శంకరంపేట లోని ఇరిగేషన్ డి ఈ శ్రీనివాస్ రెడ్డిని కలిసి కుంట కాల్వను కాపాడాలని కోరుతూ గ్రామానికి చెందిన బండారు శంకర్ ఫిర్యాదు చేశారు, తమ పొలం పక్కన ఉన్న మరో రైతు కుంట కాల్వను కబ్జా చేయడంతో తమ పొలంలోకి వెళ్లకుండా వరదనీరు వచ్చి ఇసుకమేటలు పెడుతున్నాయన్నారు. కాలువ కబ్జాకు గురి కావడంతో ఇతర రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, ఇరిగేషన్ అధికారులు స్పందించి కబ్జాకు గురైన కాలును పునరుద్ధరించాలని వారు కోరారు, ఇరిగేషన్ ఈ ఈ ని కలిసి ఫిర్యాదు చేస్తామని ఇదే విషయంపై కలెక్టర్కు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.

## ఫెర్టిలైజర్,సీడ్స్ షాప్ ను ఆకస్మిక స్థానిక చేసిన జిల్లా కలెక్టర్



**-కల్తీ విత్తనాలు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు...**

**-షావు యజమాన్యులను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ ఫెర్టిలైజర్ , సీడ్స్ షాప్ ని ఆకస్మిక తనిఖీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు. సోమవారం రోజు ఫెర్టిలైజర్ షాప్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. లైసెన్స్ ఉందా లేదా అని చెక్ చేయడం జరిగింది. షాప్ లో అమ్ముతున్న ఎరువులు , విత్తనాల ఏ ఏ కంపెనీ కి సంబంధించిన విత్తనాలు , ఎరువులు ఉన్నాయని పరిశీలించడం జరిగింది. రైతులకి కల్తీ , నాసిరకం విత్తనాలను అమ్మకూడదు అని చెప్పారు. అలా అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తప్పని సరిగా రైతులకు రశీదులను ఇవ్వాలని అన్నారు. షాప్ లో అమ్ముతున్న సర్టిఫైడ్ , నాన్ సర్టిఫైడ్ విత్తనాలని తనిఖీ చేశారు. రైతులకు ఏమైన సందేహాలు ఉంటే అగ్రికల్చర్ ఆఫీసర్ ని అడిగి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు.

## ప్రజావాణి వినతుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**హనుమకొండ జూన్ 30(మనవార్త ప్రతినిధి):**ప్రజావాణిలో వచ్చిన వినతులను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతులను జిల్లా కలెక్టర్ కు అందజేశారు.ప్రజలు అందించిన వినతులను వెంటనే సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారానికి చర్యలు చేపట్టడంపై కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు 176 వినతులను అందజేశారు.జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన వినతులను త్వరగా పరిష్కరించాలన్నారు.వచ్చిన పలు వినతులపై తక్షణమే చర్యలు చేపట్టాలని జిల్లాలోని పలువురు తహసిల్దార్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్,ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

## కొమరం భీం కళాకారులకు కంజర్లు అందజేత



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 30 (మన వార్తా ప్రతినిధి )**

సుజాతనగర్ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ కాలనీ కళాకారులకు నాలుగు కన్జర్లు అందజేయడం జరిగింది వ్యవసాయ రైతు కౌలు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పుల్లయ్య కళాకారులకు డొనేట్ చేయగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య లు చేతుల మీదుగా కొమరం భీం కళాకారులకు నాలుగు కంజర్లు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య లు మాట్లాడుతూ కళాకారులు ప్రజా సమస్యలపై కళారూపాలు ప్రదర్శించి ప్రజలను చైతన్య చైతన్యవంతం చేసే సామర్థ్యం కళాకారులకు ఉన్నదని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు మల్లె బోయిన లింగయ్య జిల్లా కమిటీ సభ్యులు శ్రీధర్ రాజు సుజాత నగర్ సిపిఎం మండల నాయకులు బచ్చలకురు శీను కాటాల తిరుపతిరావు కొమరం భీమ్ కళాకారులు రాములు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జమీందారీ సురేఖకు అమ్మ భరోసా కిట్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



**-హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్...**

**-ప్రతి నెలలో ఒక రోజు "అమ్మకు భరోసా" కార్యక్రమం ఉంటుంది...**

**-జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**

గర్భిణీ స్త్రీ సురేఖతో ఆప్యాయంగా మాట్లాడి , ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు వెళ్లారు. సురేఖ నువ్వు సమయానికి భోజనం చేస్తున్నావా..? మందులు వేసుకుంటున్నావా..? అంటూ అడిగి తెలుసుకున్నారు. గర్భధారణ సమయంలో శ్రద్ధ తీసుకోవాలని , సమయానికి ఆహారం తీసుకుంటే పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉంటాడని తెలిపారు. వారి కుటుంబ పరిస్థితుల్ని అడిగి తెలుసుకున్న , ఈ సమయంలో మానసిక ఒత్తిడులు లేకుండా ఉండాలని సూచించారు. భవాని కుటుంబానికి అవసరమైన పోషకాహారాన్ని అందించేందుకు న్యూట్రిషన్ కిట్ను వారికీ అందజేశారు. అనంతరం , ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం చేసుకోవడం పూర్తి స్థాయిలో ఆరోగ్యకరమైన , అనవసర ఖర్చులు లేకుండా జరుగుతుంది వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సమయంలో తల్లి , బిడ్డకు అవసరమైన మందులు , టీకాలు ఉచితంగా అందించబడతాయని తెలిపారు. ఇంకా , కాన్పు తర్వాత 102 వాహన సేవ ద్వారా తల్లిని బిడ్డతో కలిపి ఇంటి వద్ద దింపే సదుపాయం కూడా ఉందని వివరించారు. ఆహార పదార్థాలపై కూడా కలెక్టర్ గర్భిణి స్త్రీ కి అవగాహన కల్పించారు. మెంతి కూర , తోటకూర , పుంటికూర వంటి ఆకుకూరలను పప్పులతో కలిపి వారానికి కనీసం రెండు సార్లు తినాలని చెప్పారు. అలాగే గ్లాస్ పాలు , కొబ్బరి ముక్కలు (ఎండినవి లేదా తాజా) , పల్లీలు బెల్లంతో కలిపి , ఖర్జూరాలు , డ్రైఫ్రూట్స్ తీసుకోవాలని సూచించారు. హిమోగ్లోబిన్ శాతం తక్కువగా ఉన్నప్పుడు డాక్టర్ సూచన మేరకు ఐరన్ ట్యాబ్లెట్స్ లేదా ఇంజక్షన్ రూపంలో తీసుకోవడం సూచించారు. ఈ రకమైన ఆహారం ద్వారా గర్భిణికి శారీరకంగా , మానసికంగా ఎదుగుదల ఉంటుంది. అలాగే కాన్పు అయిన తర్వాత ఒక గంటలోపు ముర్రు పాలను తప్పకుండా ఇవ్వాలనే అంశంపై కూడా గర్భిణికి అవగాహన కల్పించారు. ప్రతి నెలలో ఒక రోజు "అమ్మకు భరోసా" కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకి సూచించారు. తద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందడంతో పాటు తల్లి బిడ్డల ఆరోగ్యం పదిలంగా తెలియచేస్తారు. అదేవిదంగా అంగన్వాడీ టీచర్లు , ఆశా వర్కర్లు , ఏఎన్ఎంలు తరచూ గర్భిణుల ఇండ్లను సందర్శించి గర్భిణి స్త్రీల ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వారికీ తగిన సలహాలు , సూచనలు ఇవ్వాలన్నారు.

## గొల్లిపర్తి లో వైద్య శిబిరం నిర్వహించిన వైద్యాధికారులు



**-సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి వైద్యాధికారి హరిప్రియ...**

**రామాయంపేట జూన్ 30 (మన వార్త ప్రతినిధి నరేందర్)**మెదక్ జిల్లా రామయంపేట మున్సిపల్ పరిధిలోని గుల్పర్తి గ్రామంలో డెంగ్యూ జ్వరాలు ప్రబలి ఊరంతా మంచాన పడ్డారు, పలు ప్రైవేటు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకున్నారు ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ఆర్థిక భారం ఎక్కువ అవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, వైద్య సిబ్బంది మూడు బృందాలుగా ఏర్పడి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించి వారి రక్త నమూనాలు సేకరించారు, మీడియాలో వచ్చిన కథనానికి స్పందించి జిల్లా కలెక్టర్ జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు గుల్పర్తి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ హరిప్రియ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ ఆదేశాల మేరకు గ్రామంలో నేటి నుంచి ఐదు రోజులపాటు వైద్య శిబిరం నిర్వహిస్తామని ఆమె తెలిపారు. వైద్య శిబిరంలో నేడు 70 మంది ని పరీక్షించి వారి రక్త నమూనాలను సేకరించి తెలంగాణ డయాగ్నస్టిక్ మెదక్ పంపామని రెండు రోజుల్లో రక్త పరీక్షల రిపోర్ట్స్ వస్తాయన్నారు. గ్రామంలో ఇంటింటి ఫీవర్ సర్వే చేయడానికి మూడు బృందాలను ఏర్పాటు చేశామని 100 ఇండ్లకు ఒక బృందం పర్యటించి జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి వైద్య సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి హరిప్రియ తో పాటు సిహెచ్ఓ కొండయ్య, హెచ్ ఇ ఓ రామారావు, సూపర్వైజర్ దీవెన, డాక్టర్లు సాయి కృష్ణ, భరత్, ఏఎన్ఎం లు బాబు లక్ష్మి, రమాదేవి, అర్చన, స్వప్న, ల్యాబ్ టెక్నీషియన్ మహిపాల్, ఆశా వర్కర్ అనిత, తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ వేడుకల్లో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



**-విద్యార్థులకు అందజేసిన డాక్టరేట్ అవార్డు గ్రహీత బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నతహా పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మాటూరి రాజు పదవి విరమణ వేడుకల్లో భాగంగా సోమవారం రోజు ఉదయం విద్యార్థులకు తన సొంత నిధులతో నోట్ పుస్తకాలు , పెన్స్ , పెన్సిల్స్ , రబ్బర్స్ మరియు కాంపస్ బాక్సులు పంపిణీ చేసిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవైస్ చిస్తీ , మండల విద్యాధికారి (ఎంఈఓ) నాగవర్ధన్ రెడ్డి , యాదాద్రి జిల్లా బీజేపీ పార్టీ మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్ , జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కోల్పుల అమరేందర్ , పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థిని , విద్యార్థులు మరియు తల్లిదండ్రులు , పార్టీలకు అతీతంగా పదవి విరమణ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొనడం జరిగింది.

## వరంగల్ సీపీ ని మర్యాద పూర్వకంగా కలసిన ఏ.ఎస్పీప్రకాష్



**వరంగల్ జూన్ 30(మనవార్త ప్రతినిధి):**వరంగల్ డివిజన్ నూతన ఏ. ఎస్పీగా భాధ్యతలు చేపట్టిన శుభం ప్రకాష్ సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకముగా కలుసుకొని మొక్కను అందజేశారు. నిరుపేద ప్రజలకు సత్వరమే న్యాయం అందించే రీతిలో క్రింది స్థాయి అధికారులపై పర్యవేక్షణ వుండాలని సీపీ నూతన ఏ.ఎస్పీ కి సూచించారు.

## సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా రవి రాథోడ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 30 (మనవార్త ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షతన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,టేకులపల్లి మండలం, కొత్త తండా గ్రామానికి చెందిన భూక్యా రవి రాథోడ్ సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులుగా నియమితులయ్యారు, ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానము చేయడం జరిగింది ఈ సమావేశంలో రవి రాథోడ్ మాట్లాడుతూ సేవాలాల్ సేనలో గత రెండు సంవత్సరాల నుండి తనకిచ్చిన రాష్ట్ర ఉపాధ్యక్షులు పదవిని ఇచ్చినప్పుడు తన కర్తవ్యాన్ని నెరవేరుస్తూ, ఎక్కడ బంజారా బిడ్డలకు సమస్య వచ్చిన వారి పక్షాన నిలబడి పోరాటం చేయడం జరిగింది, అందుకని నిన్న 29వ తారీకు హైదరాబాద్ రామంతపూర్ లో సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ విస్తరణలో లిభూక్యా రవి రాథోడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాష్ట్ర అధ్యక్షులు అంగోత్ రాంబాబు నాయక్ నియమించడం జరిగింది నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లంబాడి బిడ్డల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని మీడియా మీడియా సమావేశంలో మాట్లాడడం జరిగింది, ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1/70 యాక్ట్, పీసా యాక్ట్ -1996, అటవీ హక్కుల చట్టం, అనేక చట్టాలను తుంగలో తొక్కి గిరిజనులను గిరిజనేతరులు ఇబ్బంది పెట్టాలని చూస్తే వారి పక్షాన సేవాలాల్ సేన ఎప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్ ,జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బట్టు హుస్సేన్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి జరుపుల లాలునాయక్ ,సుజాతనగర్ మండల అధ్యక్షులు ప్రసాద్ నాయక్, సీతారాం నాయక్,కేలోత్ విజేయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## 33 కెవి కొత్త లైన్ పునరుద్ధరణతో విద్యుత్ కోతలకు విముక్తి



**బూర్గంపాడు, మనవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సారపాక మరియు బూర్గంపాడు మండల విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ ని ఇచ్చే భాగంగా నూతనంగా 33 కెవి లైన్ ని ఏర్పాటు చేసిన విషయం అందరికీ విధితమే. నాణ్యమైన విద్యుత్తును నిరంతరంగా ఇచ్చేందుకు ఈరోజు ఛార్జ్ చేసుకోవడం జరిగింది . లైన్ వల్ల పవర్ ఇంట్రరప్షన్స్ ని తగ్గించుకొని ఇన్ టైం లో టైం డ్యూరేషన్ని తగ్గించడానికి సుమారుగా కోటిన్నర రూపాయల వ్యయంతో కొత్త లైన్ లైన్ వేయడం ద్వారా ప్రజలకు విద్యుత్ కోతల కష్టాలు పోయినట్టేనని విద్యుత్ అధికారులు విలేకరుల సమావేశంలో తెలిపారు . కొత్త లైన్ ని ఈరోజు సూపర్ండెంట్ ఇంజనీర్ జి మహేందర్ మరియు డి.ఈ. కన్స్ట్రక్షన్ నందయ్య , వెంకటేశ్వర్లు ఏ.డి.ఈ. కన్స్ట్రక్షన్ యాసిన్, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ భద్రాచలం వేణు , కన్స్ట్రక్షన్ ఏఈలు యోహాను, హరిత మరియు సారపాక ఏఈ జి. ఉపేందర్ బూర్గంపాడు ఏఈ సారిక పటేల్ ఆధ్వర్యంలో నూతన లైన్ ని సూపర్ండెంట్ ఇంజనీర్ ప్రారంభించడం పట్ల ప్రజలు తన తోటి విద్యుత్ సిబ్బంది సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## యాదవుల ఆత్మగౌరవ సత్యాగ్రహ దీక్షకు తరలిన నాయకులు




**గంభీరావుపేట. జూన్ 30 మన వార్త ప్రతినిధి**
హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో సోమవారం జరిగిన యాదవ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో యాదవుల ఆత్మగౌరవ సత్యాగ్రహ దీక్ష కు గంభీరావుపేట మండలయాదవ సంఘం మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ ఆధ్వర్యంలో మండల యాదవ నాయకులు సోమవారం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. యాదవులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని, జనాభా దామాషా ప్రకారం పోస్టులు భర్తీ చేయాలని, రెండో విడత గొర్రెల పంపిణీ చేయాలని, యాదవ కార్పొరేషన్ కు పదివేల కోట్లు కేటాయించాలని, స్థానిక సంస్థలు, విద్యా ఉద్యోగ రంగాలలో బీసీలకు 42% రిజర్వేషన్లు జీవో జారీ చేయాలని, నినాదాలు చేస్తూ తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి బొంగు మల్లేశం యాదవ్, నాయకులు పెద్దవేని వెంకట్ యాదవ్, ముచ్చర్ల మల్లేశం యాదవ్, తొట్ల మలేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఎప్పుడు గుర్తింపు ఉంటుంది



**-మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్...**

**చేగుంట జూన్ 30 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
మెదక్ జిల్లా, చేగుంట మండలం, చందాయి పేట గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించిన అజిత (సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు) పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్ హాజరయ్యారు, ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాధా కిషన్ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులకు సమాజంలో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని, విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే ఉపాధ్యాయులకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని, ఇన్ని సంవత్సరాలు ఉపాధ్యాయురాలుగా సేవలందించడమే కాకుండా, పిల్లలకు ఆర్థిక సాయం చేయడం కూడా చాలా సంతోషమని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగాతీర్చి దిద్దడం లో ఉపాధ్యాయులు కీలక పాత్ర వహిస్తారని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కిషన్, మండల విద్యాధికారి నీరజ, నార్సింగి మండల విద్యాధికారి గంగుబాయి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు అమర్ శేఖర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సంతోష, వివిధ సంఘాల జిల్లా,మండల నాయకులు చల్లా లక్ష్మణ్, వెంకట్రాంరెడ్డి , రాజగోపాల్ గౌడ్, వరాల నర్సింలు, విట్టల్ రెడ్డి, రంగా రెడ్డి, జనార్దన్ రెడ్డి,రావుల వెంకటేష్, మనోహర్ రావు, పెంటా గౌడ్ కృష్ణమూర్తి, నరసింహ రావు, బాల పోచయ్య తిరుపతి రెడ్డి, చల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు బడి నడిపితే వారిపై చర్యలు...



**గంభీరావుపేట. జూన్ 30 మన వార్త ప్రతిని.**
గంభీరావుపేట గ్రామంలో మైనర్ డ్రైవింగ్" స్పెషల్ డ్రైవ్ ఎస్సై గంభీరావుపేట నిర్వహించారు, ఇట్టి స్పెషల్ డ్రైవ్ లో మైనర్ నడిపిన బైక్ లకి జరిమానా విధించి, మైనర్లకు బండిని ఇవ్వవద్దని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు, ఎవరైనా మైనర్లు బండి నడిపితే వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై ఎన్ రమాకాంత్ గంభీరావుపేట హెచ్చరించారు.

## కుక్కల దాడికి 20 మేకలు బలి



**జహీరాబాద్, జూన్ 30 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గ పరిధి కోహిర్ మండలం గురుజువాడ గ్రామంలో ముజఫర్ పటేల్ రైతుకు చెందిన మేకలపై కుక్కలు దాడి చేశాయి. కుక్కల దాడిలో 20 మేకలు మరణించడంతో పాటు మరో 5 మేకలు గాయాల పాలయ్యాయి. దీనితో గ్రామ రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్టపోయిన రైతుకు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎస్సీ ఎస్టీ%డ%విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు



**కల్వకుర్తి.జూన్ 30. మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం వ్యవసాయ పొలంలో నీటి గుంతలో పడి చిక్కొండ పద్మ అనే మహిళ మృతి చెందింది.మృతి విషయం తెలుసుకున్న ఎస్సీ ఎస్టీ%డ%విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు మృతురాలి కుటుంబాన్ని పరమార్శించి మృతురాలి భర్త చిక్కొండ కోటయ్య కు3000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించి, మృతురాలి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆధుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ దేవాలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మగోని రవిగౌడ్,మాజీ కో ఆప్షన్ సభ్యులు గుమ్మకొండ బాల్ జంగయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎముక రవి, నాప మల్లయ్య,%ంఎ% సెల్ అధ్యక్షులు మహేందర్, నాయకులు మొక్తాల బాల్ జంగయ్య, పెరుమాళ్ళ శ్రీశైలం,చిక్కొండ శ్రీశైలం,డొక్కా రమేష్, తాడేం పుల్లయ్య, మదన శ్రీను,చిక్కొండ పర్వతాలు, చిక్కొండ వెంకటయ్య, కట్ట రమేష్, మొక్తాల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహణతో మహిళలు ఆర్థిక పురోగతిని సాధించాలి



**హనుమకొండ జూన్ 30(మనవార్త ప్రతినిధి):** స్వయం సహాయక సంఘానికి చెందిన మహిళల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ విజయవంతంగా ఏడాది ని పూర్తి చేసుకోవడం అభినందనీయమని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటై విజయవంతంగా సాగుతుండగా జిల్లా కలెక్టర్ సందర్శించారు. మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంలో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రుల సమక్షంలో గతేడాది జూన్ 29వ తేదీన ప్రారంభించారు.ప్రారంభోత్సవం నుండి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ మహిళా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఇతర అధికారులతో కలిసి క్యాంటీన్ ను సందర్శించి అక్కడ ఉన్న వసతులను పరిశీలించారు. నిర్వాహకులు నికితాంజలి బృందంతో కలెక్టర్ సంభాషించారు. క్యాంటీన్ నిర్వహణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా మహిళలు మరింత ఆర్థిక పురోగతిని సాధించాలన్నారు. ఇదేవిధంగా మహిళలు విజయవంతంగా క్యాంటీన్ ను నిర్వహిస్తూ సమాజంలోని మరేంతో మంది మహిళలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు.మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణను మహిళా సంఘాలకు అప్పగించిందని, తద్వారా మహిళలు పురోగతి సాధించాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, మెప్మా కోఆర్డినేటర్ రజిత రాణి, తదితరులతోపాటు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## పులిమామిడి లో పౌర హక్కుల దినోత్సవం...



**చేగుంట జూన్ 30 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
మెదక్ జిల్లా, చేగుంట మండలం పులిమామిడి గ్రామంలో సోమవారం చేగుంట ఆర్ఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో, సివిల్ రైట్స్ అవగాహన సదస్సు పులిమామిడి గ్రామంలో ఎస్సీ కాలనీలో నిర్వహించారు. ఆర్ఐ సంతోష్ కుమార్, మరియు ఎస్సీ హాస్టల్ వార్డెన్ రమేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గానికి చెందిన కులస్తులను ఎవరైనా కులం పేరుతో దూషించిన దేవుని గుడిలోనికి రాకుండా అడ్డుపడిన వారి పైన ఎస్సీ, అట్రాస్టిట్ కేసు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఎవరైనా కులాంతర వివాహం చేసుకున్నట్లయితే వారికి ప్రభుత్వం తరఫున 50 వేల రూపాయలు నగదు అందిస్తారు మరియు, పై చదువుల కొరకు విదేశాలకు వెళ్లాలంటే ఆర్థికస్తోమత లేకపోతే వారికి రెండు లక్షల రూపాయలు ప్రభుత్వ సహాయం అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఆర్ఐ సంతోష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎస్సై బిక్య నాయక్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రమేష్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ, ఎస్సి కులానికి చెందిన సభ్యులు పాల్గొన్నారు.

## గంజాయి కేసు నిందితులకు శిక్ష ఖరారు



**జహీరాబాద్, జూన్ 30 (మన వార్త):** గంజాయి కేసులో పట్టుబడిన నిందితులకు జైలు శిక్ష ఖరారు అయినట్లు జహీరాబాద్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ టి శ్రీనివాస్ రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు. ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం తేది 15 జూన్ 2019 న ఎక్సైజ్ స్టేషన్ లో నమోదైన కేసు విషయంలో నిందితులైన పవన్ కుమార్ సర్ధార్ (36) తండ్రి కలిపాడ సర్ధార్ ఒరిస్సా, అనిమేశ్ మందల్ (26) తండ్రి దులాల్ మందళ్ లకు సంగారెడ్డి జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయ మూర్తి 5 సంవత్సరముల జైలు శిక్ష, 25 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. కేసులో పట్టబడిన 10 కిలోల గంజాయి, ఒక మొబైల్ ఫోన్ సీజ్ చేసినట్లు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## గోదాముల నిర్మాణ పనులు ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**వరంగల్ జిల్లా జూన్ 30(మనవార్త ప్రతినిధి):** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో సోమవారం 14.17 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న 20 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాము పనులకు రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు,ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి,కె ఆర్ నాగరాజు లతో కలసి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా,ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రమోషన్ పొందిన అడిషనల్ కలెక్టర్ లతకు పుష్ప గుచ్ఛం ఇచ్చిన జగిత్యాల జిల్లా రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్




**జగిత్యాల జిల్లా: జూన్ 30 మనవార్త ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి)**
జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ లత ప్రమోషన్ సందర్భముగా తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ కార్యవర్గం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద్ కుమార్, ప్రధాన కార్యదర్శి చిట్యాల భూమయ్య, అసోసియేట్ అధ్యక్షులు కట్ట విష్ణు, దుస రాజశేఖర్, ఉపాధ్యక్షురాలు అర్చన కుమారి, కోశాధికారి రాచకొండ నరేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేందర రావు, రంగారావు, ప్రచార కార్యదర్శి వంగ రాజేశం, ఈ సి మెంబర్స్ రాహుల్,గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రచారకర్యదర్శిగ ఎడ్ల సమ్మయ్య మాదిగ



**హసన్ పర్తి జూన్30(మనవార్త ప్రతినిధి):** సోమవారం రోజున మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ ఎమ్మార్పీఎస్ టి వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ ఆదేశాల మేరకు నూతన కమిటీల నిర్మాణం కొరకై మాదిగ మహా మేళ విజయప్రదం చెయ్యడం కొరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బొక్కల వెంకటస్వామి మాదిగ ఆధ్వర్యంలో హనుమకొండ జులైవాడ కి చెందిన ఎడ్ల సమ్మయ్య మాదిగ ని రాష్ట్ర ప్రచార కర్యదర్శిగా నియమిస్తూ వినతి పత్రం జారీచేయడం జరిగింది తదనంతరం ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు హాజరై జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ మద్దతు తెలుపుతూ వర్గీకరణ సాధించడంలో ప్రతి ఒక్కరి శ్రమ ఉందని ఈ విజయం అమరవీరులకు అంకితం తెలుపుతూ జులై 7న ఒంగోలులో జరగబోయే మాదిగ మహా మేళ సభకు అధిక సంఖ్యలో జనం తరలి రావాలని పిలుపునిస్తూ విజ్ఞప్తి చెయ్యడం జరిగింది ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేరిపోతుల విల్సన్ మాదిగ రాష్ట్ర నాయకులు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి ఎడ్ల ఉపేందర్ మాదిగ, వరంగల్ జిల్లా అధ్యక్షులు దాసరి సారన్న మాదిగ, ప్రధాన కార్యదర్శి గుర్రపు శ్యామ్ మాదిగ,హనుమకొండ జిల్లా అధ్యక్షులు గాదె మహిపాల్ మాదిగ,గొట్టిముక్కల పూర్ణచారి తదితరులు పాల్గొన్నారు.

## భీరపాక శివకుమారి కి డాక్టరేట్




**హసన్ పర్తి జూన్ 30(మనవార్త ప్రతినిధి):**వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం నుండి భీరపాక శివకుమారి డాక్టరేట్ పొందారు.కాకతీయ విశ్వవిద్యాలయంలో చరిత్ర,పర్యాటక నిర్వహణ విభాగం నుండి భీరపాక శివకుమారి డాక్టర్ పి సదానందం మార్గదర్శకత్వంలో సమకాలిన తెలుగు సాహిత్యంలో ప్రతిబింబించే,తెలంగాణలో మహిళలపై జరిగిన దారుణాలు(1911-1948) అనే అంశంపై పిహెచ్డి పొందారు.పరీక్షల కంట్రోలర్, సోషల్టి, సోషల్ సైన్స్ ఫ్యాకల్టీ డీన్ కట్ల రాజేందర్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్, విభాగాధిపతి రాజ్ కుమార్ సోమవారం శివకుమారికి అవార్డు ప్రధానం చేశారు.ఈ సందర్బంగా అధ్యాపక సభ్యులు, పరిశోధన పండితులు, విద్యార్థులు, స్నేహితులు శివకుమారిని అభినందించారు.

## ఇంచార్జీ ఎంపీడీఓ,గా రోజారెడ్డి బాధ్యతలు



**పెబ్బేరు.జూన్30 (మన వార్త ప్రతినిధి)**
పెబ్బేరు మండల పరిషత్ ఇంచార్జీ ఎంపీడీఓ,గా రోజారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకు ఎంపీడీఓ గా పని చేసిన రవీందర్ పదవి విరమణ పొందడంతో కార్యాలయ ఎంపీఓ,గా పని చేస్తున్న రోజారెడ్డి పూర్తి స్థాయి ఇంచార్జీ ఎంపీడీఓగా నియమిస్తూ జడ్పీ సీఈవో యాదయ్య నుంచి ఉత్తర్వులు వచ్చాయి.ఆయన ఉత్తర్వుల మేరకు ఆమె సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

## కూచిపూడి నృత్యం లో ప్రతిభ కనపర్చిన ఓరుగల్లు విద్యార్థినులు



**హనుమకొండ జూన్ 30(మనవార్త ప్రతినిధి):**హన్మకొండకు చెందిన తాడిశెట్టి మనస్విని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో 6వ తరగతి చదువుతున్నది విద్యార్థిని, నాలుబోలు శ్రీకారణ్య తేజస్వి పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నది. నలుబోల శ్రీ కారుణ్య వీరు ఇద్దరు విద్యార్థునీలు ఈ నెల 28తేదీ న తిరుపతిలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో ఎంపికై వారి ప్రతిభను ప్రతిభావంతంగా చాటుకున్నారు, వీరు మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్ మనవరాలు. భద్రకాళి నృత్య ప్రదర్శనశాలలో పి. శుభాషిణి దగ్గర నృత్యం నేర్చుకుంటున్నారు.మనస్విని, శ్రీ కారుణ్యల ప్రదర్శన ప్రతీక్షణంలో ఆహ్లాదకరంగా నిలిచిందని,వీరి ప్రతిభ తెలంగాణ రాష్ట్రానికి, ముఖ్యంగా ఓరుగల్లుకు గౌరవంగా నిలిచిందని.కార్యక్రమ నిర్వాహకులు వారిని శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.ఈ విజయానికి వారి కుటుంబ సభ్యులు, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ మరియు తేజస్వి పాఠశాల యాజమాన్యం వారిని హృదయపూర్వకంగా అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలలో నోటు పుస్తకాలు పంపిణీ చేసిన బైండ్ల రాజ్ కుమార్



**చిన్న శంకరంపేట జూన్ 30 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండలంలోని సంగాయిపల్లి ప్రభుత్వ పాఠశాలలో నోట్ పుస్తకాలను బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అంబాజీపేట గ్రామానికి చెందిన బైండ్ల రాజకుమార్ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయి నోట్ పుస్తకాలు మాత్రం విద్యార్థులు కొనుకుంటున్నారు. వారికి ఆ భారం లేకుండా ఉండాలని ఈ కార్యక్రమం చేపట్టనట్లు తెలిపారు. విద్యార్థులు అందరూ బాగా చదువుకొని అనుకున్న లక్ష్యాలకు చేరాలని సమాజంలో మీ గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మంచి ప్రవర్తన అలవర్చుకోవాలని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయురాలు ప్రవీణ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం ఎంచుకున్నందుకు రాజ్ కుమార్ కు చైల్డ్ సురక్ష ఫౌండేషన్ కు విద్యార్థుల తల్లిదండ్రులనుండి పాఠశాల తరుపున ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. విద్యార్థులు జూన్ నెలలో పాఠశాల ప్రారంభం అయితే జూలై నెల చివరి వరకు కూడా పుస్తకాలు అందరూ కొనుకోలేరు, ఈ సారి చైల్డ్ సురక్ష ద్వారా రాజకుమార్ అందించిన పుస్తకాలు చాలా ఉపయోగకరం, యువత ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయాలి అని కోరుకుంటున్నామన్నారు, ఈ కార్యక్రమంలో మడూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రవీందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రవీన్ ఉపాధ్యాయులు నగరాణి, మహేష్ గ్రామ పెద్దలు బాలా గౌడ్ గంగాధర్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం ఫీజు రాయితీ కల్పించండి



**-పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందజేయాలి...**
**-టియుడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా...**

**వేములవాడ జూన్ 30 (మన వార్త ప్రతినిధి)**
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ,నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో నూటికి నూరు శాతం ఫీజు రాయితీని కల్పించాలని (టియుడబ్ల్యూజే హెచ్ 143 ) తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కు యూనియన్ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా మాట్లాడుతూ పాత్రికేయులు ఎటువంటి జీతభత్యాలు లేకుండా సమాజంలోని సమస్యలను అనునిత్యం చేరవేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పని చేస్తున్నారన్నారు,అలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.పేద,మధ్య తరగతి వర్గాల వారే ఎక్కువమంది జర్నలిస్టులు ఉన్నారని,ప్రైవేట్ విద్యాసంస్థల్లో వారి పిల్లలకు నూటికి నూరు శాతం ఫీజు రాయితీతో పాటు పాఠ్య పుస్తకాలను ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు.అలాగే గతంలో కొందరు ప్రైవేటు విద్యాసంస్థల వారు డీఈవో ఉత్తర్వులను కూడా అమలు చేయలేదని ఆరోపించారు. ఈసారైనా ఖచ్చితంగా ప్రతి విద్యా సంస్థల యజమానులు మీ ద్వారా విడుదలైన ఆదేశాలను అమలు చేసే విధంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. దీనికి కలెక్టర్, ఇన్చార్జి డిఈఓ వినోద్ కుమార్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టు పిల్లలకు నూటికి నూరు శాతం రాయితీని అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి సామల గట్టు, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్, తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు గడదాసు ప్రసాద్, కొలిపాక నరసయ్య, సయ్యద్ అలీ, జితేందర్ రావు, లింగం గోపి, కొత్వాల్ శ్రీనివాస్, జిల్లా రమేష్, రాజశేఖర్,సాగర్, షేక్ రియాజ్, విష్ణు, గంగాధర్,దుబ్బాక రాజు, మదు సాగర్, దేవేందర్, దేవరాజు, అనిల్ రావు,అజారొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత దీక్షలకు ఉద్యమకళాకారుల మద్దతు....




**వేములవాడ జూన్ 30 ( మన వార్త ప్రతినిధి)**
సోమవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు కరీంనగర్ జిల్లా ఉద్యమ కారుల ఫోరం జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి ఆధ్వర్యంలో 100 మంది శాంతియుత దీక్షలు చేస్తున్నద్యమకారులకు తెలంగాణ ఉద్యమకళా కారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి ఉత్తర తెలంగాణ కళాకారుల కోఆర్డినేటర్ బొడ్డు రాములు , కరీంనగర్ జిల్లా ఉద్యమ కళాకారుల అధ్యక్షులు బొజ్జ ఎల్లయ్య రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల ఉపాధ్యక్షులు కనపర్తి హనుమాన్ బుర్రి శంకరయ్య జిల్లా ఉద్యమ కళాకారుల ప్రెస్ మీడియా కార్యదర్శి మామిండ్ల సత్తయ్య జిల్లా ఉద్యమ కళాకారుల కార్యవర్గ సభ్యులు అన్నారపు హరీష్ చందుర్తి మండల కళాకారులు ఉపాధ్యక్షులు పుల్ కం లచ్చయ్య కళాకారులు తదితరులు పాల్గొన్నారు అనంతరం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారుల శాంతియుత దీక్షలో భాగంగా కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు చేస్తున్న శాంతియుత దీక్ష శిబిరం నందు పాల్గొని తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ సంఘీభావాన్ని ప్రకటించినది తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ముఖ్య భూమికను పోషించిన ఉద్యమకారులను గుర్తించి ఉద్యమకారులకు కొరకు వెంటనే ఒక కమిటీ వేసి గుర్తింపు కార్డులు అందజేయాలన్నారు అర్హులైన వారికి 250 గజాల ఇండ్ల స్థలం 25 వేల గౌరవ వేతనం అందజేసి ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు శాంతియుత దీక్షలో ఉద్యమకారుల మహిళలు ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ జన్మదిన వేడుకలు..



**-లి పొనగంటి సంపత్ కుమార్ (పి ఎస్ కే) ఫౌండేషన్ ప్రారంభం...**
**జమ్మికుంట, జూన్ 30( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. అనంతరం(పొనగంటి సంపత్ కుమార్) పిఎస్ కే ఫౌండేషన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులు పొనగంటి రాము మాట్లాడుతూ సంపత్ కుమార్ జన్మదినం సందర్భంగా పొనగంటి సంపత్ (పి ఎస్ కే) ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని,పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఉద్దేశంతో పొనగంటి సంపత్ (పిఎస్ కే) ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. పి ఎస్ కే ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని రాము అన్నారు. అనంతరం స్థానిక శివాలయంలో పొనగంటి శ్రీధర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, పొనగంటి కొమురయ్య,పోనగంటి సురేష్ (జెమిని) కాసర్ల సతీష్, పొనగంటి మధు, రాకేష్, రాజు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ జన్మదిన వేడుకలు..




**-లి పొనగంటి సంపత్ కుమార్ (పి ఎస్ కే) ఫౌండేషన్ ప్రారంభం...**
**జమ్మికుంట, జూన్ 30( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. అనంతరం(పొనగంటి సంపత్ కుమార్) పిఎస్ కే ఫౌండేషన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులు పొనగంటి రాము మాట్లాడుతూ సంపత్ కుమార్ జన్మదినం సందర్భంగా పొనగంటి సంపత్ (పి ఎస్ కే) ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని,పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఉద్దేశంతో పొనగంటి సంపత్ (పిఎస్ కే) ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. పి ఎస్ కే ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని రాము అన్నారు. అనంతరం స్థానిక శివాలయంలో పొనగంటి శ్రీధర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, పొనగంటి కొమురయ్య,పోనగంటి సురేష్ (జెమిని) కాసర్ల సతీష్, పొనగంటి మధు, రాకేష్, రాజు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. అనంతరం(పొనగంటి సంపత్ కుమార్) పిఎస్ కే ఫౌండేషన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులు పొనగంటి రాము మాట్లాడుతూ సంపత్ కుమార్ జన్మదినం సందర్భంగా పొనగంటి సంపత్ (పి ఎస్ కే) ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని,పేద ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఉద్దేశంతో పొనగంటి సంపత్ (పిఎస్ కే) ఫౌండేషన్ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. పి ఎస్ కే ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని రాము అన్నారు. అనంతరం స్థానిక శివాలయంలో పొనగంటి శ్రీధర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, పొనగంటి కొమురయ్య,పోనగంటి సురేష్ (జెమిని) కాసర్ల సతీష్, పొనగంటి మధు, రాకేష్, రాజు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట రూరల్ సిఐ గా లక్ష్మి నారాయణ బాధ్యతల స్వీకరణ



**జమ్మికుంట, జూన్ 30( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట రూరల్ సిఐగా కాంతల లక్ష్మీనారాయణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇల్లందకుంట, వీణవంక మండలాల ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎలాంటి సమస్య వచ్చిన నేరుగా పోలీస్ స్టేషన్ కి వచ్చి సంప్రదించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు, యువత గాని ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## జూలై రెండవ తారీఖున శ్రీహనుమాన్ దేవాలయం అగ్రహారం హుండీ లెక్కింపు కార్యక్రమం



**వేములవాడ జూన్ 30 ( మన వార్త ప్రతినిధి )**
వేములవాడ ఈనెల జూలై రెండవ తారీఖున హనుమాన్ దేవాలయం అగ్రహారం నందు హుండీ లెక్కింపు కార్యక్రమం జరుగుతుందని ఇట్టి హుండీ లెక్కింపు కార్యక్రమం శ్రీ హనుమాన్ దేవాలయ ఆవరణలో జరుగుతుందని ఇట్టి హుండీ లెక్కింపు పర్యవేక్షణ దేవాదాయ శాఖ, జగిత్యాల డివిజన్ పరిశీలకులు, వ్యవస్థాపక కుటుంబ సభ్యుల పర్యవేక్షణలో, భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమం ఉంటుందని ఆలయ ఈవో ఎన్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు

## విజయ్ దేవరకొండ నటిస్తున్న చిత్రం 'కింగ్డమ్' పై భారీ అంచనాలు




జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్నురి దర్శకత్వంలో టాలీవుడ్ రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటిస్తున్న చిత్రం 'కింగ్డమ్' పై భారీ అంచనాలు ఉన్నాయి. గౌతమ్ ఈ చిత్రానికి కథ అందించారు. మొదట మార్చి 28 అన్నారు, తర్వాత మే 31 అన్నారు. తర్వాత ఫైనల్ గా జూలై 4 ఫిక్స్ అన్నారు. ఇప్పుడు ఆ డేట్ కి కూడా రావడం లేదు. కొత్త రిలీజ్ గురించి ఇంకా అధికారికంగా ప్రకటించలేదు మేకర్స్. దీంతో ట్విట్టర్ లో నిర్మాత నాగవంశీపై ఛాన్స్ దొరికిన ప్రతిసారి విరుచుకుపడుతున్నారు విజయ్ అభిమానులు. 'కన్నప్ప' రిలీజ్ గురించి ట్వీట్ వేసినా, 'హరిహర వీరమల్లు' ట్రైలర్ గురించి ట్వీట్ వేసినా విజయ్ ఫ్యాన్స్ అంతా ఏకమై నాగవంశీని ఓ రేంజ్లో ఆడేసుకుంటున్నారు. దీంతో నాగవంశీ దిగొచ్చి వారిని శాంతింపజేయడానికి ఓ మంచి అప్డేట్ ఇచ్చాడు. నాగవంశీ తన ట్విట్టర్ ద్వారా స్పందిస్తూ.. "నేను ఏం పోస్ట్ చేసినా 'కింగ్డమ్' గురించి నాపై విరుచుకుపడుతూ వస్తున్నారు. మీ బాధను నేను అర్థం చేసుకోగలను. కానీ నమ్మండి. మీకొక మాసివ్ బిగ్ స్క్రీన్ ఎక్స్పీరియన్స్ అందించాలి అని నా టీమ్ అహర్నిశలు ఈ ప్రాజెక్టు కోసం కష్టపడుతూనే ఉంది. మీకు నేను మాటిస్తున్నాను. ఇది ఆవేశంతో చెబుతున్నది కాదు. మీకు తెలుసు నాకు ఎంతో నమ్మకం కలిగితేనే కానీ ఏదీ చెప్పను. ఎందుకంటే కొంచెం మిస్ ఫైర్ అయినా మీ క్రియేటివిటీ(ట్రోలింగ్ టాలెంట్) అంతా నాపై చూపిస్తారు. అందుకే 'కింగ్డమ్' సినిమా చూసిన నమ్మకంతో చెబుతున్నా కచ్చితంగా ఇది మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. దర్శకుడు గౌతమ్ స్టైల్లో ప్యాక్ చేసిన కమర్షియల్ ఎంటర్టైనర్ ఇది. అతి త్వరలో రిలీజ్ డేట్ టీజర్ అలాగే సాంగ్ అనౌన్స్మెంట్ తో కలుద్దాం" అంటూ చెప్పుకొచ్చాడు. సో 'కింగ్డమ్' రిలీజ్ డేట్ ను టీజర్ ద్వారా ప్రకటించనున్నారు అనమాట. అలాగే సాంగ్ అనౌన్స్మెంట్ కూడా ఉండబోతుంది.

## గురుకుల పాఠశాలలలో శ్రీవాణి బలవన్మరణం కలిచివేసింది



**-పేదపిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం..**
**-మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..**

**హనుమకొండ జూన్ 30(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా పరకాల మండలంలోని మల్లక్కపేట గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల వసతి గృహంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఏకు శ్రీవాణి హాస్టల్ గదిలో ఉరివేసుకొని బలవన్మరణం పాల్పడిన ఘటన ఎంతో కలిచివేసినదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శ్రీవాణి ఆత్మహత్య ప్రభుత్వ హత్యేనని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. ఈ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన సంవత్సరంన్నర కాలంలో గురుకుల పాఠశాలలలో ఇలాంటి సంఘటనలో ఎన్నో జరిగాయన్నారు. సంఘటన తెలిసిన వెంటనే తాను అందుబాటులో లేకున్న సంబంధిత అధికారులకు ఫోన్ చేస్తే స్పందించలేదన్నారు. ఈ ఘటనకు పూర్తి భాద్యులు అధికారులదేనని అన్నారు. తెలిసి తెలియని వయసులో పిల్లలు తప్పుచేస్తే కౌన్సిలింగ్ చేసి సరిదిద్దాల్సిన బాధ్యత గురుకుల యాజమాన్యానిదని అన్నారు. కానీ ఈ గురుకుల పాఠశాలలో విద్యార్థినులను యాజమాన్యమే బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిసిందన్నారు. ఆ భయంతో చిన్నారులు ఇలాంటి ఘటనలు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదపిల్లల ప్రాణాలతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనతో మిగతా పిల్లల తల్లితండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. శ్రీవాణి కుటుంబాన్ని అండగా ఉంటామని, ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి కారణమైన వారిని శిక్షించే వరకు ప్రభుత్వంపై న్యాయ పోరాటం చేస్తామన్నారు.

## చీరకట్టులో ఆకట్టుకునే పోజులతో అంజలి



తమిళ్ లో వచ్చిన షాపింగ్ మాల్ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ చిన్నది. ఈ తెలుగులో కూడా డబ్ అయ్యి హిట్ టాక్ తెచ్చుకుంది. షాపింగ్ మాల్ లో తన నటనతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది ఈ చిన్నది. ఆతర్వాత జర్నీ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది అంజలి. తమిళ్ లో వచ్చిన షాపింగ్ మాల్ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ చిన్నది. ఈ తెలుగులో కూడా డబ్ అయ్యి హిట్ టాక్ తెచ్చుకుంది. షాపింగ్ మాల్ లో తన నటనతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది ఈ చిన్నది. ఆతర్వాత జర్నీ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది అంజలి. అలాగే హీరోయిన్ గా పలు ల్లో నటించింది అంజలి. సూపర్ స్టార్ మహేష్ బాబు, వెంకటేష్ కలిసి నటించిన సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు తో అంజలి మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఆతర్వాత ఈ అమ్మడుకి చెప్పుకోదగ్గ లు రాలేదు. దాంతో కొన్ని ల్లో కీలక పాత్రలో నటించింది. అలాగే సూర్య సింగం2, అల్లు అర్జున్ నటించిన సరైనోడు ల్లో స్పెషల్ సాంగ్స్ లో మెప్పించింది. అటు తమిళ్ ల్లోనూ.. ఇటు తెలుగు ల్లోనూ నటిస్తుంది అంజలి. రీసెంట్ గా డిజిటల్ వరల్డ్ లోనూ అడుగుపెట్టింది. ఓటీటీలోనూ పలు లు, సిరీస్ లు చేసింది ఈ అమ్మడు. చివరిగా గేమ్ ఛేంజర్ లో నటించింది. కానీ ఈ ఆశించిన స్థాయిలో విజయం అందుకోలేకపోయింది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ క్రమంలో ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు పంచుకుంది. చీరకట్టులో ఆకట్టుకునే పోజులతో ఫోటోలను షేర్ చేసింది. ఈ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ చిన్నదాని ఫోటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.